తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
02-05-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 91
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

ప్రాణాలతో చెలగాటం!

- కంచె లేని ట్రాన్స్ ఫార్మర్
- ప్రజల ప్రాణాలు పోతే ఎవరిది బాధ్యత?
- తక్షణం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్

గుమ్మడిదల మే 1 (సిరి న్యూస్):
గుమ్మడిదల పురపాలక సంఘ పరిధిలోని ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ కంచె లేకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇండ్లకు అతి సమీపంలో ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడైనా ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితిలో ఉంది. ప్రత్యేకంగా, చిన్నారులు ఆ ప్రాంతంలోనే నిర్లక్ష్యంగా ఆడుకుంటుండటం, పక్కనే రహదారి ఉండటంతో పశువులు, గొర్రెలు, మేకలు నిరంతరం అక్కడి నుండి వెళ్లడం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయి.

7

తెలంగాణ పాలిట్రిక్స్!

రాజకీయ వేడి పెంచిన పార్టీలు

- వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే భారీ గ్రౌండ్ వర్క్
- నేరుగా రంగంలోకి గులాబీ బాస్..
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్
- బీఆర్ఎస్ టార్గెట్‌గా మాటల వాడి పెంచిన రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో ఈసారి పాగా వేయడమే లక్ష్యంగా కమల దళం స్కెచ్
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలే లక్ష్యం
- ఢిల్లీ పెద్దల ఆపరేషన్ ఆకర్ష్
- 10న పీఎం మోడీ పర్యటన అందుకేనా?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పై కవిత మాటల దాడి

పొలిటికల్ బ్యూరో, సిరి న్యూస్:
తెలంగాణలో రాజకీయ సమీకరణాలు ఊహించని రీతిలో మారుతున్నాయి. అధికారం కోల్పోయిన కసితో 'గులాబీ' దళం, అధికారాన్ని నిలబెట్టుకోవాలనే పట్టుదలతో 'కాంగ్రెస్', ఈసారి ఎలాగైనా పీఠాన్ని దక్కించుకోవాలని 'బీజేపీ'.. ఇలా ప్రధాన పార్టీలన్నీ ఢీ అంటే ఢీ అంటున్నాయి. దీనికి తోడు కవిత కొత్త రాజకీయ పార్టీ తెలంగాణ రక్షణ సేన ఆవిర్భావం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. మొన్నటి వరకు కాంగ్రెస్,

మిగతా 2వ పేజీలో..

కార్మికుల చెమటలో సమాజ భవిష్యత్తు

- కార్మిక దినోత్సవం సందర్భంగా సీఎం శుభాకాంక్షలు
- గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టం
- సింగరేణి కార్మికులకు ముందస్తు బోనస్
- అసంఘటిత రంగ కార్మికుల హక్కులకు భరోసా

హైదరాబాద్:
ప్రతి కార్మికుడి చెమట చుక్కలో సమాజ భవిష్యత్తు దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రమే ప్రతి విజయానికి మూలమని, అభివృద్ధికి కార్మికులే బలం అని చెప్పారు. రాష్ట్రంలో కార్మిక సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని వివరించారు. కష్టం చేసిన ప్రతి చేతి విలువను గుర్తించి సమానత్వం, న్యాయం, గౌరవం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవస్థీకృత, అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్లాట్‌ఫామ్ ఆధారిత చట్టాన్ని తీసుకొచ్చామని, వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేసినట్టు తెలిపారు.

మిగతా 2వ పేజీలో..

కార్మిక లోకానికి దార్శనికుడు అంబేద్కర్

- 8 గంటల పని దినం బాబాసాహెబ్ చలవే
- మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాల భర్తీ
- మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం
- మే డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది
- 120మంది ఆటో డైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- బీఆర్ఎస్ హయాంలో కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మేడే ఉత్సవాల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3

ఆధునిక టెక్నాలజీతో నేర నియంత్రణ

- నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
- దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
- డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతల స్వీకరణ

3

రైతులను వెంటనే ఆదుకోవాలి: బండి సంజయ్

- సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ
- హామీలు అమలు చేయకుంటే ఆందోళన హెచ్చరిక
- పంట నష్ట పరిహారంపై అసంతృప్తి

3

రూ. 20 వేలు లంచం డిమాండ్ చేసిన టికెట్ ఇన్ స్పెక్టర్..

- చెప్పుతో దాడి చేసిన కండక్టర్, ప్రయాణికులు
- రాయికోడ్ వద్ద టికెట్ చెకింగ్‌కు ఆపిన అధికారులు
- ఓ ప్రయాణికుడు టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు

2

సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట

- పండించిన పంటల అమ్మకం కోసం యాప్
- 4న ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- నేరుగా సేంద్రియ ఉత్పత్తులు కొనుగోలుకు వీలు

2

ఆర్టీసీకి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

3

కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో పెను భారం

2

మధుసూదన్ నిబద్ధత మరువలేనిది

- కుటుంబీకులను ఓదార్చిన ఉప ముఖ్యమంత్రి
- హైదరాబాద్‌కు జ్యోతి బదిలీ, కుమారుడికి ఉద్యోగంపై హామీ

2

తల్లి త్యాగం..

ప్రపంచాన్ని కదిలించిన దృశ్యం!!

- బర్గీ డ్యామ్‌లో పడవ ప్రమాదం..
- చివరి క్షణం వరకు బిడ్డ కోసం పోరాడిన తల్లి
- 15 గంటల తర్వాత బయటపడిన అత్యంత హృదయవిదారక ఫొటో
- ప్రాణాలకంటే ప్రేమ గొప్పదని చూపించిన ఘటన

నేషనల్ బ్యూరో, సిరి న్యూస్:
మధ్యప్రదేశ్‌లోని బర్గీ డ్యామ్ వద్ద జరిగిన పడవ ప్రమాదం హృదయ విదారక దృశ్యాలను మిగిల్చింది. క్రూయిజ్ పడవ మునిగిపోయిన ఘటనలో ఒక తల్లి తన బిడ్డను కాపాడేందుకు చివరి క్షణం వరకు పోరాడిన తీరు ప్రపంచాన్ని కదిలిస్తోంది. ప్రమాదం జరిగిన దాదాపు 15 గంటల తర్వాత బయటకు వచ్చిన ఒక ఫోటో

మిగతా 2వ పేజీలో..

సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట

- పండించిన పంటల అమ్మకం కోసం యాప్
- 4న ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- నేరుగా సేంద్రియ ఉత్పత్తులు కొనుగోలుకు వీలు

హైదరాబాద్, మే 1:

తెలంగాణ వ్యవసాయ రంగంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. సేంద్రీయ సాగు చేస్తున్న రైతులకు అండగా నిలిచేందుకు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మే 4వ తేదీన సేంద్రీయ ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ టిజి ఆర్గానిక్స్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు, జన్యుమార్పిడి పంటలకు స్వస్తి పలికి.. సహజ వనరులు, సేంద్రీయ ఎరువులతో పంటలు పండించడమే సేంద్రీయ వ్యవసాయం. నేటి ఆధునిక కాలంలో అధిక దిగుబడుల కోసం రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగడమే కాకుండా, మనం తినే ఆహారం విషతుల్యమవుతోంది. వాతావరణం కూడా దెబ్బతింటోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా సేంద్రీయ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. చాలామంది రైతులు ఆసక్తితో సేంద్రీయ సాగు వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. మార్కెట్‌లో సరైన గుర్తింపు, నాణ్యతా ప్రమాణాలు లేకపోవడం వల్ల వినియోగదారుల్లో నమ్మకం కలగడం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం యాప్‌ను తీసుకువస్తోంది. దీని ద్వారా రైతులు పండించిన పంటకు సరైన ధర, వినియోగదారులకు కల్తీలేని ఆహారం లభించనున్నాయి.

తెలంగాణ సేంద్రీయ సాగులో ఈ యాప్ ఒక నూతన విప్లవానికి నాంది కానుంది. ప్రస్తుతం దాదాపు 500 మంది రైతులు యాప్ లో ఉన్నారు. తెలంగాణలో సేంద్రీయ ధృవీకరణ సేవలు ఇస్తున్న ఇతర రీజినల్ కౌన్సిల్స్ అయిన ఏకలవ్య ఫౌండేషన్, సెంటర్ ఫర్ సస్టెయినబుల్ అగ్రికల్చర్ తో ఇతర ఆర్గానిక్ రైతుల వివారాలు కూడా ఈ యాప్ లో పొందుపరచడం జరుగుతుంది. సుమారు 100 కు పైగా ఆర్గానిక్ ప్రొడక్ట్స్ ఈ యాప్ లో కస్టమర్లకు అందుబాటులో ఉంచడం జరిగింది .రైతు మొబైల్ నంబర్, చిరునామా, లొకేషన్ వివరాలు పొందవచ్చు .రైతు వద్ద అందుబాటులో ఉన్న ధృవీకృంచిన వివిధ ఆర్గానిక్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. తెలంగాణ రాష్ట్ర విత్తన / సేంద్రీయ ధృవీకరణ అథారిటీ ద్వారా సేంద్రీయ ధృవీకరణ సర్టిఫికెట్లు పొందిన రైతుల వివరాలు మాత్రమే యాప్ లో ఉంటాయి . ఈ యాప్ ద్వారా కేవలం ఆర్గానిక్ రైతు వివరాలు, మరియు అతన వద్ద అందుబాటులో ఉండే ప్రొడక్ట్స్ వివరాలు మాత్రం ఈ యాప్ లో ఉంచడం జరిగింది. ఆర్గానిక్ ప్రొడక్ట్స్ రేటును నిర్ణయించే అధికారం రైతుకు మాత్రమే ఉంటుంది. కావునా రైతును నేరుగా సంప్రదించి ధర విషయాలు చర్చించుకోవచ్చు.

తెలంగాణ పాలి'ట్రిక్స్'!

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ఢీ అంటే ఢీ అనగా.. ఇప్పుడు బీజేపీ ఢిల్లీ పెద్దలు రాష్ట్రంపై కన్నేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. కవిత సైతం తన మాటల దాటిని పెంచి ఈ సారి ఎన్నికల్లో తన ప్రభావాన్ని చూపాలని ప్రయత్నిస్తోంది..

నేరుగా రంగంలోకి కేసీఆర్

గత ఎన్నికల పరాజయం తర్వాత కొంతకాలం ఫామ్‌హౌస్‌కే పరిమితమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఇప్పుడు పూర్తిస్థాయిలో యాక్టివ్ అయ్యారు. జగిత్యాల వేదికగా నిర్వహించిన భారీ బహిరంగ సభ గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులను నట్టేట ముంచిందని కేసీఆర్ ధ్వజమెత్తారు. 'మళ్లీ మనమే వస్తున్నాం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పదేళ్ల ప్రగతిని రేవంత్ సర్కార్ నాశనం చేస్తోందని ఆరోపిస్తూ, కేసీఆర్ నేరుగా జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అంతేకాదు.. బీఆర్ఎస్ ముఖ్యనేతలతో ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేస్తున్నట్లు.. అందరినీ యాక్టివ్ అయ్యేలా ప్రోత్సహిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

రేవంత్ 'రివర్స్ అటాక్'తో దూకుడు!

బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమాత్రం తగ్గడం లేదు. గత పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దడమే మా లక్ష్యం అంటూ ఆయన బీఆర్ఎస్ టార్గెట్‌గా మాటల వేడి పెంచారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలను అస్త్రాలుగా చేసుకుని కేసీఆర్ కుటుంబాన్ని ఇరకాటంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని, ఏ శక్తీ తమను ఆపలేదని రేవంత్ సర్కార్ సవాలు విసురుతోంది. బీఆర్ఎస్ గెలవడం కాదుకదా.. ప్రతిపక్ష హోదాను సైతం ఊడగొడతానంటూ శపథం పూనారు.. దీనికి తగ్గట్లే వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం చేజిక్కించుకునేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం

తెలంగాణపై కమలం కన్ను..

మరోవైపు, తెలంగాణలో పాగా వేయడమే లక్ష్యంగా బీజేపీ 'మిషన్ తెలంగాణ'ను వేగవంతం చేసింది. ఈ నెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనకు రానుండటం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటన సాక్షిగా తెలంగాణలో బీజేపీ సత్తా చాటాలని మోదీషా ద్వయం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. కేంద్ర పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూనే, అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ రెండూ ఒకటేనని ప్రచారం చేస్తూ మూడవ ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహరచన చేస్తోంది.

గులాబీ, కాంగ్రెస్ గూటిలో కాషాయ సెగలు!

బీజేపీ ఇప్పుడు ఇతర పార్టీల నుంచి బలమైన నాయకులను ఆకర్షించే పనిలో పడింది. ముఖ్యంగా మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ బీజేపీలో చేరుతారనే వార్తలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. కేసీఆర్ స్వయంగా క్లాస్ తీసుకున్నప్పటికీ, మల్లారెడ్డి వివరణలు సంతృప్తికరంగా లేవనే చర్చ నడుస్తోంది. మోదీ పర్యటన రోజున భారీగా ఇతర పార్టీల నేతలు కాషాయ కండువా కప్పుకుంటారని, దీనికోసం ఆపరేషన్ ఆకర్ష్ కు పదును పెట్టారని సమాచారం.

కవిత మార్క్ పాలిటిక్స్!

ఈ రాజకీయ చదరంగంలో మరో ఆసక్తికర పరిణామం కల్వకుంట్ల కవిత నాయకత్వంలోని కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'. తండ్రి పార్టీ బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్, ప్రత్యర్థి బీజేపీలను కాదని ఆమె కొత్త దారిలో పయనిస్తున్నారు. 'తెలంగాణ ఆత్మగౌరవం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం' అంటూ ఆమె రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. నిరుద్యోగులు, మహిళలు, ఆర్టీసీ కార్మికుల సమస్యలపై గళం విప్పుతూ, అన్ని వర్గాల నుంచి చేరికలపై దృష్టి సారించారు. వచ్చే ఎన్నికల్లో కవిత పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

వ్యూహ ప్రతివ్యూహాలతో పార్టీలు

ప్రస్తుతానికి రాష్ట్రంలోని ప్రతి ప్రధాన పార్టీ తనదైన శైలిలో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ తన కోల్పోయిన పట్టును నిలుపుకోవాలని, కాంగ్రెస్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని, బీజేపీ పీఠాన్ని దక్కించుకోవాలని భీకరంగా పోరాడుతున్నాయి. కవిత కొత్త పార్టీ ఎవరి ఓట్లకు గండి కొడుతుంది? సామాన్య ప్రజల మొగ్గు ఎవరి వైపు ఉంటుంది? అనేది కాలమే నిర్ణయించాలి. ఏది ఏమైనా, తెలంగాణ రాజకీయాల్లో ముందస్తు వేడి మాత్రం పీక్స్‌కు చేరుకుంది.

కార్మికుల చెమటలో సమాజ భవిష్యత్తు

హైదరాబాద్:

ప్రతి కార్మికుడి చెమట చుక్కలో సమాజ భవిష్యత్తు దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రమే ప్రతి విజయానికి మూలమని, అభివృద్ధికి కార్మికులే బలం అని చెప్పారు.

రాష్ట్రంలో కార్మిక సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని వివరించారు. కష్టం చేసిన ప్రతి చేతి విలువను గుర్తించి సమానత్వం, న్యాయం, గౌరవం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవస్థీకృత, అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్లాట్‌ఫామ్ ఆధారిత చట్టాన్ని తీసుకొచ్చామని, వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేసినట్టు తెలిపారు. సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని కల్పించినట్టు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విదేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. కార్మికుల అంకితభావం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత కట్టుబడి పనిచేస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

తల్లి త్యాగం.. ప్రపంచాన్ని కదిలించిన దృశ్యం!!

మొదటిపేజీ తరువాయి

ఈ విషాదానికి ప్రతీకగా మారింది. క్లిష్ట పరిస్థితుల్లోనూ తన కుమారుడిని వదలకుండా కాపాడేందుకు ఆ తల్లి చేసిన ప్రయత్నం ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలిస్తోంది. శారీరకంగా బలహీనమైనా, తన ప్రేమతో చివరి వరకూ పోరాడిన తల్లి త్యాగం అందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. ఈ ఘటనలో తల్లి, బిడ్డ ఇద్దరూ ప్రాణాలతో బయటపడకపోయినా, ఆమె చూపిన ప్రేమ, ధైర్యం శాశ్వతంగా గుర్తుండిపోయేలా చేసింది. తల్లి అంటే కేవలం జన్మనిచ్చే వ్యక్తి మాత్రమే కాదని, తన పిల్లల కోసం ప్రాణాలనైనా పణంగా పెట్టే మహాశక్తి అని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఈ విషాద ఘటన సమాజానికి గాఢమైన సందేశాన్ని అందించింది. తల్లి ప్రేమకు ఎలాంటి సరిహద్దులు ఉండవని, అది ఎంతగొప్పదో ఈ సంఘటన మళ్లీ గుర్తుచేసింది. అలాంటి తల్లికి ప్రజలు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నారు.

రూ. 20 వేలు లంచం డిమాండ్ చేసిన టికెట్ ఇన్ స్పెక్టర్..

- చెప్పుతో దాడి చేసిన కండక్టర్, ప్రయాణికులు
- హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు
- రాయికోడ్ వద్ద టికెట్ చెకింగ్‌కు ఆపిన అధికారులు
- ఓ ప్రయాణికుడు టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు

హైదరాబాద్, మే 1 :

హైదరాబాద్ నుంచి నారాయణఖేడ్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును రాయికోడ్ వద్ద టికెట్ చెకింగ్‌కు ఆపిన అధికారులు ఓ ప్రయాణికుడు టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. దీంతో టికెట్ ఇన్‌స్పెక్టర్ ఆ ప్రయాణికుడితో పాటు కండక్టర్‌పై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.20 వేల లంచం డిమాండ్ చేశాడు. ఈ తీరుపై కండక్టర్, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ ఇన్‌స్పెక్టర్‌తో వాగ్వాదం జరిగింది.

ఆగ్రహంతో ఉన్న కండక్టర్, కొందరు ప్రయాణికులు టికెట్ ఇన్‌స్పెక్టర్‌పై చెప్పులతో దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికుల మధ్య ఉద్రిక్తతను మరోసారి బయటపెట్టింది. లంచగొండి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మధుసూదన్ నిబద్ధత మరువలేనిది

- కుటుంబీకులను ఓదార్చిన ఉప ముఖ్యమంత్రి
- హైదరాబాద్‌కు జ్యోతి బదిలీ, కుమారుడికి ఉద్యోగంపై హామీ

హైదరాబాద్, మే 1 :

ఉన్నతమైన విలువలు, వృత్తి పట్ల అంకితభావం కలిగిన సీపీఆర్వో మారబోయిన మధుసూదన్‌ను కోల్పోవడం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మధుసూదన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి శుక్రవారం వెళ్లిన ఆయన శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మధుసూదన్ భార్య జ్యోతి, తల్లి పార్వతమ్మలతో మాట్లాడిన భట్టి విక్రమార్క మధుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయ విలువలకు మధు నిలువెత్తు రూపమని, సమాజం పట్ల ఆయనకున్న దృక్పథం, వృత్తిలో ఆయన చూపిన నిబద్ధత ఎందరికో ఆదర్శం అని కొనియాడారు. మధు మృతి వ్యక్తిగతంగా తనకు కూడా తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను కుటుంబ సభ్యులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మధుసూదన్ సతీమణి జ్యోతి ప్రస్తుతం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో కోఆర్డినేటర్‌గా హైదరాబాద్‌లో డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. తన కుమారుడి భవిష్యత్తు దృష్ట్యా తనను శాశ్వతంగా హైదరాబాద్ లేదా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకు బదిలీ చేయాలని కోరారు. దీనిపై తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుంటామని భట్టి హామీ ఇచ్చారు. బీటెక్ పూర్తి చేసిన కుమారుడు వెంకట్ సూరజ్‌కు కార్పొరేట్ సంస్థల్లో మంచి ఉద్యోగం వచ్చేలా సహకరించాలని కోరగా సూరజ్ భవిష్యత్తు బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం ప్రకటించారు. మధుసూదన్ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి ఎలాంటి అవసరం వచ్చినా, ఇబ్బంది కలిగినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వ్యక్తిగతంగానూ ఆ కుటుంబానికి పూర్తి సహకారం అందిస్తామని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో పెను భారం

- కేంద్రంపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్, , మే 1 :

కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ ధర పెంచడంపై నీటిపారుదల, పౌర సరఫరాల శాU మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇది సామాన్యుడిపై పెనుభారం మోపే నిర్ణయమని దుయ్యబట్టారు. 19 కేజీల గ్యాస్ ధరను రూ.993 అంటే సుమారు రూ.1000 పెంచడంపై శుక్రవారం ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. ఒక్కసారిగా 30 నుండి 35 శాతం పెంచడంతో హోటళ్లు, కేఫ్‌లు, రెస్టారెంట్లు సహా చిన్న తరహా వీధి వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు పూర్తి కాగానే కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం అంటే సామాన్యులను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. పెంచిన ధరలతో 19 కేజీల గ్యాస్ ధర రూ.3 వేలకు మించిపోయిందన్నారు. ఈ పెరుగుదలతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు.

కార్మిక లోకానికి దార్శనికుడు అంబేడ్కర్

- 8 గంటల పని దినం బాబాసాహెబ్ చలవే
- మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాల భర్తీ
- మహిళల ఆర్థిక స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం
- మే డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, మే 1 :

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక లోకానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మిర్యాలగూడలో శుక్రవారం పర్యటించిన ఆయన అక్కడ మేడే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాలను, అందులో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ పోషించిన కీలక పాత్రను గుర్తు చేసుకున్నారు. 140 ఏళ్ల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రాణాలర్పించి చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆనాడు ప్రభుత్వం, యాజమాన్యాలు చేసిన దాడిలో కార్మికులు చిందించిన రక్తంతో తడిసిన ఎర్ర జెండానే నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల పోరాటానికి చిహ్నంగా మారిందని తెలిపారు. చికాగో సంఘటన జరిగిన ఐదేళ్ల తర్వాత జన్మించిన బాబాసాహెబ్ అంబేడ్కర్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారని డిప్యూటీ సీఎం అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం 194246 మధ్య వైస్రాయ్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నప్పుడే అప్పటివరకు ఉన్న 1214 గంటల పని విధానాన్ని రద్దు చేసి 8 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాతగా కోట్లాదిమంది కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించి భరోసా ఇచ్చారని కొనియాడారు. కేవలం పురుష కార్మికులే కాకుండా మహిళా కార్మికుల సంక్షేమం కోసం అంబేడ్కర్ అనేక చట్టాలు చేశారని భట్టి విక్రమార్క వివరించారు. దేశంలో తొలిసారిగా మహిళలకు ప్రసూతి సెలవు హక్కును కల్పించిందీ ఆయనేనని తెలిపారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తిలో సమాన వాటా, వారసత్వ హక్కులు, విడాకులు, దత్తత తీసుకునే హక్కులను కల్పించి వారిని సామాజికంగా బలోపేతం చేశారని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం అని, పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన కేవలం మూడు నెలల్లోనే 30వేల మందికి పైగా యువతకు నియామక పత్రాలు అందజేశామని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్నామని చెప్పారు. అంబేడ్కర్ ప్రసాదించిన రాజ్యాంగ స్ఫూర్తితో అణగారిన వర్గాల, కార్మికుల హక్కులను కాపాడుతూ పాలన కొనసాగిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు.

ఆర్టీసీకి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వంలో సంస్థ విలీనంతో చిత్తశుద్ధి చాటాం
- మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, మే1 :

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో శుక్రవారం నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్‌కు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించామని స్పష్టం చేశారు. త్వరలోనే కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పక్రియను గుర్తింపు పొందిన సంఘం, అధికారుల కమిటీ పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో కొత్తగా 380 రూట్‌లలో కొత్త బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. ఏడు లక్షల మంది ప్రయాణికులకు కనెక్టివిటీ పెంచామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా కార్మికులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. హక్కుల కోసం ఏవిధంగా పోరాడామో ఆ విధంగానే సంస్థ అభివృద్ధికి కార్మికులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

- ఉద్యోగ సంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

హైదరాబాద్, మే 1 :

రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులతో ఆయన శుక్రవారం సాయంత్రం సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల విన్నపాలను సావధానంగా విన్న ఆయన వారి సమస్యలపై సానుకూల హామీ ఇచ్చారు. ఉద్యోగుల సేవలను కొనియాడుతూ ఉప ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉద్యోగులు ఒక వారధిలా పనిచేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజల గడప వద్దకు చేరుతున్నాయంటే అందులో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం అని భట్టి విక్రమార్క ప్రశంసించారు.

ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల ధన్యవాదాలు

గతంతో పోలిస్తే ప్రస్తుతం ఆర్థిక క్రమశిక్షణతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంపై సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు అందుతున్నాయని, దీనివల్ల వేలాది కుటుంబాలకు ఊరట లభిస్తోందంటూ వారు డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బెనిఫిట్స్ చెల్లించేందుకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.1,000 కోట్లు కేటాయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. భేటీ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ప్రధానంగా పీఆర్సీ, కరవు భత్యం, హెల్త్ కార్డుల వంటి దీర్ఘకాలిక సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సబ్ కమిటీలో సమగ్రంగా చర్చించి త్వరలోనే ఉద్యోగులకు చెబుతామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారని, మీ విన్నపాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. మీ సమస్యలు, ఇతర అంశాలపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చిస్తామన్నారు. త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సమావేశంలో టీజీఈజేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, దేవరకొండ సైదులు, టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో వి. రాజశేఖర్, సెక్రటరీ జనరల్, టీజీఈ జేఏసీ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కె.రామకృష్ణ, ఎస్.రాములు, బాణాల రాంరెడ్డి, పెంటయ్య, రమేష్ పాక, డాక్టర్ నిర్మల, ఎండీ హబీబ్ మియా, కె.మహిపాల్ రెడ్డి, దర్శన్ గౌడ్, వి,బిక్షం, ఉపేందర్ రావు, ఎన్.రాబర్ట్ బ్రూస్, డాక్టర్ ఎ.సైదులు, జె.బుచ్చయ్య, కె.కుమార స్వామి, ఎస్‌కే.హబీబ్ మియా, వెంకటేశం, వివేక్, మమత, క్రాంతి కుమార్, రవి, నరేందర్, స్వామి, దేవిక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లపై కోర్టు ధిక్కరణ

- పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, మే 1:

ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ లకుహైకోర్టు నోటీసులు ఇచ్చింది. పెండింగ్ చలాన్లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్ ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్ ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

ఆధునిక టెక్నాలజీతో నేర నియంత్రణ

- నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
- దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
- డ్రగ్స్ నియంత్రణకు మరిన్ని కఠన చర్యలు
- డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, మే 1:

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలకగా కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితుల వేద ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు నూతన డీజీపీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల దర్యాప్తు పోలీసుల ప్రాథమిక విధులే అయినా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి మరింత సమర్థంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్న డీజీపీ¾ ప్రధానంగా నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే జరగకముందే వచ్చే సంకేతాలను పసిగట్టి అప్రమత్తంగా ఉండటంపై దృష్టి సారిస్తామన్నారు. చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అవి జఠిలమవుతాయని, అందుకే ముందస్తు నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా మహిళల భద్రత, బాలల అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రాజీ లేని పోరాటం చేస్తామని ప్రకటించారు. నేటి తరం సైబర్ నేరాలు, డ్రగ్స్ ముప్పును ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేసిన డీజీపీ వీటిని అరికట్టడానికి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను శక్తివంతం చేస్తామన్నారు. విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి యువతను ఈ మహమ్మారి నుండి కాపాడతామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన నిబంధనలు అమలు చేసేందుకు ప్రత్యేకంగా 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కేవలం దొంగతనాలే కాకుండా ఆహార కల్తీ, రియల్ ఎస్టేట్ మోసాలు, బెట్టింగ్, స్మగ్లింగ్ వంటి వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

శాఖ పునర్వ్యవస్థీకరణ

గతంలో నక్సల్స్ నియంత్రణ కోసం గ్రే హౌండ్స్, ఎసఐబి విభాగాలను ఏర్పాటు చేసి కేటాయించిన సిబ్బందిని ప్రస్తుతం అవసరమైన సైబర్, నార్కోటిక్స్ విభాగాలకు బదిలీ చేస్తామని, అలాగే సుమారు 19 వేల పోలీసు ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందులో ఇప్పటికే ఐదు వేల నియామకాలకు ఆమోదం లభించిందని తెలిపారు. ఏసీబీ, సీఐడీ వంటి కీలక విభాగాలకు పూర్వవైభవం తీసుకురావడంతోపాటు, వివిధ ప్రభుత్వ విభాగాలతో పోలీస్ పరిధిని అనుసంధానించి సమన్వయం పెంచుతామన్నారు. సాంకేతికత వినియోగంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, డ్రోన్ల వినియోగాన్ని పెంచుతామన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్ కోసం గూగుల్ వంటి సంస్థల సహకారం తీసుకుంటామని, విపత్తు సమయాల్లో హైడ్రా, ఫైర్ డిపార్ట్‌మెంట్లతో కలిసి ఫస్ట్ రెస్పాండర్‌గా పనిచేసేలా సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాడైపోయిన సీసీ కెమెరాల మరమ్మతుల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపడతామని, దర్యాప్తులో సాంకేతిక లోపాల వల్ల నేరస్తులు తప్పించుకోకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా డాక్యుమెంటేషన్‌ను పక్కాగా చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో నక్సలిజం దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని, మిగిలి ఉన్న వారు కూడా పునరావాస పాలసీ ప్రకారం జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది దశలో ఉందని, త్వరలోనే సమీక్షించి దానికి అనుగుణంగా చార్జ్‌షీట్ వేస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలకు దిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూనే రాజ్యాంగబద్ధమైన భావప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తామన్నారు. తాను మెట్రో మేనేజ్‌మెంట్ విధానాన్ని అనుసరిస్తానని, క్షేత్రస్థాయి అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే క్రైమ్ మీటింగ్స్ ద్వారా వారి పనితీరును పర్యవేక్షిస్తానని ఆనంద్ స్పష్టం చేశారు. సమావేశంలో శాంతిభద్రతల డీజీ మహేష్ ఎం భగవత్, టీఎసఎల్పీఆర్బీ చైర్మన్ వివి శ్రీనివాసరావు, ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్, సిఐడి డీజీ చారు సిన్హా, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీ అనిల్ కుమార్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రాణహిత-చేవెళ్ల పునరుద్ధరణకు చర్యలు

- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి ప్రణాళికలు
- మహారాష్ట్రలో ముంపు తగ్గింపునకు ప్రత్యామ్నాయాలు
- ఎన్డీఎసఏ మార్గదర్శనం మేరకు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలకు మరమ్మతులు
- ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు
- మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,, మే 1 :

చేవెళ్లప్రాణహిత వద్ద బ్యారేజ్ నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకుగాను తుమ్మిడిహట్టి వద్ద తలపెట్టిన బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రతో సంప్రదింపులు జరిపేందుకు పూర్తిస్థాయిలో సాంకేతిక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్‌లను ఆదేశించారు. ఉభయ రాష్ట్రాలకు అనువైన పద్ధతిలో ఉండేందుకు తగిన ప్రతిపాదనలు రూపొందించడంతోపాటు అంతర్ రాష్ట్ర జల ఒప్పందాల అంశంపై మంత్రి ఉత్తమ్ బేగంపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని భూభాగంతోపాటు చప్రాల వన్యప్రాణుల అభయారణ్యంలో ముంపు ప్రభావం తగ్గేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ముంపు ప్రభావిత ప్రాంతాలకు అవసరమైతే నష్టపరిహారాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి అంగీకరించిన విషయాన్ని ప్రస్తావిస్తూ తక్కువ వ్యయంతో వరద నీటి ప్రవాహాన్ని వినియోగించేలా నిర్మాణం చేపట్టేలా మార్గాలు చూడాలన్నారు. సాంకేతిక నైపుణ్యం, ఆర్థిక ప్రయోజనాలతోపాటు సమగ్రంగా అధ్యయనం చేయాలని స్పష్టం చేశారు. అంతర్ రాష్ట్ర చర్చలకు ముందే ప్రత్యామ్నాయ మార్గాలు, సాధ్యాసాధ్యాలు, ఖర్చు చేసే మొత్తంతో ఒనగూరే ప్రయోజనాలతోపాటు భూగర్భానికి సంబంధించిన సాంకేతిక వివరాలతో పూర్తిస్థాయిలో నివేదిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తక్కువ వ్యయంతో ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు ఎల్లంపల్లి జలాశయాలతో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రాంతాల వరకు 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రూపొందించిందన్నారు. అయితే 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడం, అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ రీ డిజైన్‌ల పేరుతో అకారణంగా కాళేశ్వరం పేరుతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించినా ఆశించిన ప్రయోజనం చేకూరలేదన్నారు. ప్రాజెక్టు పరిధి విస్తరించినప్పటికీ ఎత్తిపోతలపై ఆధారపడడంతో విద్యుత్ చార్జీలు పెనుభారంగా పరిణమించడంతోపాటు భారీ వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడడంతో వరద కాల్వల ద్వారా లభించే ప్రయోజనాలు నెరవేరకపోగా రంగారెడ్డి జిల్లా చివరి ప్రాంతాలకు ఎంతమాత్రం ప్రయోజనం చేకూరలేదన్నారు. చేవెళ్లప్రాణహిత పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదన్నారు. ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను సాధ్యమైన మేర వినియోగించుకుంటూ తక్కువ వ్యయంతో ఎల్లంపల్లి నుండి వరద కాల్వ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు దృష్టి కేంద్రీకరించామన్నారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లి, అక్కడి నుంచి సుందిళ్ల వరకు అనుసంధానానికి నాలుగు ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్ ప్రతిపాదనలను ఐఐటీ హైదరాబాద్ నిపుణులు, ఆర్వీ అసోసియేట్స్‌తో కలిసి సవివరంగా పరిశీలిస్తున్నామన్నారు. భూసేకరణ తగ్గించడం, పంపింగ్ అవసరాన్ని తగ్గించడం, టన్నెల్స్, కాల్వల పొడవు తగ్గించడం, మొత్తం ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలను మెరుగుపరచడం ఈ అధ్యయనాల ప్రధాన లక్ష్యమన్నారు. అందుకుగాను తుమ్మిడిహట్టి ప్రాంతంలో భూగర్భ, భౌగోళిక సర్వేలు కూడా వేగంగా కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు వర్షాకాలానికి ముందే అత్యవసర మరమ్మతులు పూర్తిచేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పనులు ఎన్డీఎస్ఏ సాంకేతిక మార్గదర్శకత్వంలో కొనసాగనున్నాయన్నారు. ఈ మరమ్మతుల కోసం ప్రతి 1.5 మీటర్లకు ఒకసారి స్టాండర్డ్ పెనెట్రేషన్ టెస్ట్, ప్రతి 3 మీటర్లకు ఒకసారి పర్మియబిలిటీ పరీక్షలు నిర్వహించాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాతి పొర తగిలిన తర్వాత కూడా మరింత లోతుగా డ్రిల్లింగ్ చేయాలని సూచించారు. ఇందుకోసం సమన్వయ కమిటీ వెంటనే ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించి పనులకు స్పష్టమైన కాలపట్టిక రూపొందించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే భారీ ఎత్తిపోతల ఆధారిత విధానంతో పోలిస్తే తక్కువ నిర్వహణ వ్యయంతో విశ్వసనీయంగా సాగునీరు అందించే అవకాశాలు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో నీటిపారుదల శాఖ సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఈఎన్‌సీ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- 120మంది ఆటో డైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- మేడే ఉత్సవాల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, , మే 1 :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆరఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. సఫాsT□ల శ్రమను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోందని, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారని తెలిపారు. మంత్రుల జీతాల్లో కోత పెట్టి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డైవర్లు సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి, అసమర్థత వల్ల ఎసఎల్‌బీసీ కుప్పకూలిపోగా చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. రూ.కోటి నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హావి□ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలస వచ్చి నివాస మేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. ఎన్నికల ముందు దాన, వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంభకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే లాక్‌డౌన్ సమయంలో రోడ్లు, వంతెనలు నిర్మించామన్నారు.

రైతులను వెంటనే ఆదుకోవాలి: బండి సంజయ్

- సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ
- హామీలు అమలు చేయకుంటే ఆందోళన హెచ్చరిక
- వడ్ల కొనుగోలు, బోనస్‌పై తీవ్ర విమర్శలు
- ఎం.ఎస్.పి అమలు లోపాలపై ప్రశ్నలు
- పంట నష్ట పరిహారంపై అసంతృప్తి

కరీంనగర్:

రాష్ట్రంలోని రైతులను వెంటనే ఆదుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం సీఎం కు బహిరంగ లేఖ రాశారు.

రైతుల ఆశలను వమ్ము చేస్తున్నారని ఆరోపిస్తూ, వడ్లు కొనుగోలులో తాలు, తేమ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద మండుటెండల్లో రైతులు పడుతున్న కష్టాలపై ప్రభుత్వం స్పందించట్లేదని అన్నారు. వడ్లకు బోనస్ హామీ అమలు కాలేదని, గత రబీ సీజన్‌లో కూడా బోనస్ ఇవ్వలేదని ప్రశ్నించారు. పత్తి పంటకు ఎం.ఎస్.పి అమలు చేయకుండా రైతులను నష్టపరిచారని పేర్కొన్నారు. మొక్కజొన్నకు కేంద్రం మద్దతు ధర ఇస్తున్నప్పటికీ కొనుగోలు బాధ్యతను విస్మరించారని విమర్శించారు. అకాల వర్షాలతో లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినప్పటికీ తగిన పరిహారం అందలేదని అన్నారు. ఎకరాకు రూ.10 వేల చొప్పున చెల్లించాల్సి ఉండగా తక్కువ మొత్తంతో సరిపెట్టారని విమర్శించారు. పౌర సరఫరాల సంస్థను అప్పుల్లోకి నెడుతున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో భారీ అప్పులు చేసినట్టు గుర్తు చేస్తూ, ప్రస్తుతం మరింతగా అప్పులు పెరిగినట్టు తెలిపారు. రైతు సమస్యలపై ప్రభుత్వం సమీక్షలు నిర్వహించలేదని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల స్పందన చూపాలని డిమాండ్ చేశారు.

సిరి పత్రిక కథనం నిజమైంది..

- నాలుగు మున్సిపల్ కో-ఆప్షన్ స్థానాలు కాంగ్రెస్ కైవసం.
- సిరి పత్రికలో ముందే ప్రత్యేక కథనం ప్రచురితమైంది.

రామాయంపేట, మే 1(సిరి న్యూస్)

సిరి పత్రికలో వచ్చిన కథనం నిజమైంది.రామాయంపేట మున్సిపాలిటీ కో ఆప్షన్ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాలను కైవసం చేసుకో నుందని, ఎన్నిక లాంచనమే అని ఒక రోజు ముందు వచ్చిన ప్రత్యేక కథనం వాస్తవం దాల్చింది. శుక్రవారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ శాసనసభ్యుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు.సమావేశానికి ముందు మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను, నలుగురు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం రంగం సిద్ధమైంది. ఇందులో రెండు స్థానాలను మైనార్టీలకు, మరో రెండు స్థానాలను ఇతరులకు కేటాయించారు. మొత్తం నాలుగు స్థానాలకు గాను ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయని, అయితే మూడు స్థానాలు ఏకగ్రీవం కాగా ఒక స్థానానికి ముగ్గురు వ్యక్తులు పోటీలో ఉన్నందున ఎన్నిక నిర్వహించాల్సి వస్తుందని కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు.ఇప్పటికే మూడు స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన ఒక్క స్థానం కోసం దేమే యాదగిరి, బోర్ర అనిల్ కుమార్, విపీ చంద్ర ప్రతాప్.. ముగ్గురు అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే సమావేశానికి అనిల్ కుమార్, వి.పి చంద్ర ప్రతాప్ హాజరు కాకపోవడంతోదేమే యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతనితో పాటుగా చింతల రాధా భవాని, మహమ్మద్ గౌస్ పాషా,ఆసియా సుల్తానాలు కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని కమిషన్ తెలిపారు.కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన నలుగురిని ఎమ్మెల్యే రోహిత్ రావు ఘనంగా సన్మానించారు. రామాయంపేట పట్టణ అభివృద్ధికి పాలక మండలి సభ్యులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కమిషనర్ గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్, కౌన్సిలర్ లు చౌదరి చరిత, మద్దెల మాధవి, కోక్కు ప్రవీణ్ కుమార్, పుట్టి సందీప్, జంగంపల్లి శంకర్ గౌడ్, గూగులోతు రవి, గజవాడ నాగరాజు , బైరం స్వప్న, దేవుని రంజిత్, దాకి శ్యామల స్వామి పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేద్దాం

- బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, మే 1(సిరి న్యూస్):

ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా మండల కేంద్రమైన గుమ్మడిదలతో పాటు కానుకుంట గ్రామంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ కార్మిక జెండాను ఆవిష్కరించే కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌తో కలిసి కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులే దేశానికి వెన్నుముకని, వారి నిరంతర శ్రమ, త్యాగాల ఫలితంగానే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కార్మికుల పాత్ర అమూల్యమని, ప్రతి రంగంలో వారి కృషి కీలకమని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంజీవరెడ్డి, మురళి, కిషన్, రాజశేఖర్, కుమార్ గౌడ్, చక్రపాణి, కానుకుంట సర్పంచ్ పెంటారెడ్డి, యూనియన్ అధ్యక్షులు బేకు మహేష్, నాయకులు శివ, బక్క సత్యనారాయణ, నక్క వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, హుస్సేన్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ముద్రిక చారి, యాదగిరి, విశాల్ గౌడ్, భార్గవ్ చారి, కాంతారావు, రాజు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కష్టం, శ్రమ ఫలితంగానే పరిశ్రమలు అభివృద్ధి

- గుమ్మడిదల పారిశ్రామిక వాడలో ఘనంగా మే డే వేడుకలు

గుమ్మడిదల, మే 1(సిరి న్యూస్)

ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా గుమ్మడిదల పారిశ్రామిక వాడలో కార్మికులు శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ పరిశ్రమల ముందు కార్మికులు, యూనియన్ నాయకులు కలిసి యూనియన్ జెండాలను ఎగురవేసి మే డే కార్యక్రమాలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కార్మిక హక్కులు కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం అని పేర్కొన్నారు. వారి కష్టం, శ్రమ ఫలితంగానే పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని, కనీస వేతనాలు, భద్రతా చర్యలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో స్పష్టమైన విధానాలు అమలు చేయాలని కోరారు. కార్మికుల ఐక్యతతోనే వారి హక్కులు సాధ్యమవుతాయని, ప్రతి కార్మికుడు సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. అలాగే కార్మికుల జీవనోపాధి మెరుగుపడేందుకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ డిఈఓగా రాజు

- కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి జిల్లా విద్యాధికారి

మెదక్ మే,01(సిరిన్యూస్)

ఇంచార్జి జిల్లా విద్యాధికారిగా ఎస్ రాజు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ గారికి పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్యా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిట రింగ్ అధికారి సుదర్శన మూర్తి ,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ,విద్యాశాఖ పర్యవేక్షకులు లక్ష్మీకాంత్ మరియు సమగ్ర శిక్ష అధికారులు నవీన్ రాజులు పాల్గొన్నారు.

మండల స్థాయి ర్యాంకు సాధించిన అక్క చెల్లెళ్ళకు సన్మానం

హత్నూర, మే 01,(సిరి న్యూస్)

హత్నూర గ్రామానికి చెందిన ఎం డి వసీం కుమార్తెలు ముస్కాన్ ఫాతిమా , మహిన్ ఫాతిమా ఇద్దరూ అక్క చెల్లెళ్ళు పదవతరగతి ఫలితాల్లో 567,567 మార్కులతో మండల స్థాయి ర్యాంకు సాధించారు. వీరిద్దరూ కేంద్రమైన హత్నూర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. మండల స్థాయి ర్యాంకు సాధించిన సందర్భంగా ఇద్దరిని దౌల్తాబాద్ ఖిద్మాతే ఖాలక్ సంస ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా శాలువాతో సన్మానించి 5 వేల నగదు అందజేశారు .ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రఫీక్, రిజ్వాన్, అస్లాం,ఫిరోజ్ ,నసీర్ తో పాటు హత్నూర కు సంబంధించిన సల్మాన్,ఆసిఫ్ లు పాల్గొన్నారు.

బీహెచ్ఈఎల్ లో ఘనంగా మే డే వేడుకలు

రామచంద్రాపురం, మే 1, (సిరి న్యూస్):

బీహెచ్ఈఎల్ రామచంద్రాపురంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. కార్మికుల ఐక్యతకు ప్రతీకగా వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.టౌన్‌షిప్ పరిధిలోని పలు ప్రాంతాల్లో యూనియన్ నాయకులు జెండాలు ఎగురవేసి కార్మిక హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యతే వారి బలం అని, అదే భావనతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.అదే విధంగా, క్రీడా కార్యక్రమాలు కూడా ఉత్సాహంగా నిర్వహించగా, వాలీబాల్, క్రికెట్ పోటీలలో పెద్ద సంఖ్యలో జట్లు పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి విజయవంతంగా ముగిసింది.

మే డే వేడుకల్లో బిఆర్టియు జెండా ఆవిష్కరణలు

కార్మికులకు అండగా నిలిచిన బిఆర్ఎస్

రామచంద్రపురం,(పటాన్ చెరు), మే 1, (సిరి న్యూస్):

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో బిఆర్టియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, సీనియర్ నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో పలు పరిశ్రమలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.కిర్బీ, తోషిబా, పెన్నార్, పారేక్ ప్లాస్ట్, టెంపుల్ ప్యాకేజ్, పారగాన్ తదితర పరిశ్రమల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో కార్మిక రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. పరిశ్రమల స్థాపనతో పాటు లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు.పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం కోసం పలు చర్యలు తీసుకున్నామని, గత దశాబ్దంలో మెరుగైన వేతన ఒప్పందాలు సాధించడంలో బిఆర్టియు కీలక పాత్ర పోషించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మాధవరావు, లక్ష్మారెడ్డి, తిరుపతి, సతీశ్, భాస్కర్ రెడ్డి, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

రామాయంపేట, మే 1 (సిరి న్యూస్)

రామాయంపేట మండల కేంద్రంలో 141వ మేడే వేడుకలు కార్మిక పోరాట స్ఫూర్తితో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నాలం బాలగౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిద్దిపేట చౌరస్తాలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యవారు లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు నల్ల బ్యాడ్జీలతో వినూత్న నిరసన వ్యక్తం చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగోలో జరిగిన బలిదానాలను గుర్తుచేస్తూ, కేంద్రం 12 గంటల పని విధానం తీసుకు రావడం శ్రమ దోపిడీయేనని ఆయన మండిపడ్డారు. కార్మిక చట్టాల రక్షణ కోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ ఆటో యూనియన్ నాయకులు ఇమ్రాన్, నాగరాజు, ఎర్ర రాములు తదితరులు పాల్గొని కార్మిక ఐక్యతను చాటారు.

కత్తి పట్టిన కిరాతకుడు అరెస్టు

కటకటాల్లోకి కర్రీ పాయింట్ నిందితుడు

అమీన్ పూర్ మే 1 సిరి న్యూస్

అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్ పరిసర ప్రాంతంలో శనివారం రాత్రి కర్రీ పాయింట్ వద్ద, పది రూపాయల కర్రీ ఇవ్వనందుకు తల్వార్ ఇద్దరిని పై దాడికి దిగిన జీవరత్నం,కర్రీ పాయింట్ యాజమాని బాబ్జి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.నేరం జరిగినప్పటి నుండి నేరస్థుడు తప్పించుకొని తిరుగుతుండగా ఎట్టకేలకు శుక్రవారం అతను ఇంట్లో ఉన్న డబ్బులు, బట్టలు తీసుకొని దూరంగా పారిపోయేందుకు, ఇంటి వద్దకు రాగా అతని పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద ఉన్న తల్వార్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించాము అని సత్యనారాయణ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, రామాంజనేయులు ఎస్ఐ తెలిపారు.

ఐక్యతే కార్మికుల బలం.!

మేడే వర్ధిల్లాలి కార్మికుల హక్కులు సాధించాలి

విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్

మెదక్ మే,1(సిరిన్యూస్)

హక్కుల సాధనకై కార్మికుల ఐక్యతే సంఘానికి బలం అని విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ పేర్కొన్నారు.మేడే అనేది సాధారణ పండుగ కాదని, కార్మికులు తమ హక్కుల సాధన కోసం రక్తం చిందించి సాధించిన చారిత్రాత్మక దినమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ సర్కిల్ కార్యాలయం వద్ద ఘనంగా కార్మికుల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1886లో అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్ ప్రాంతంలో కార్మికులు 18 గంటల పని భారాన్ని 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఆ సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఆ రక్తసిక్త పోరాటం నుంచే ఎర్రజెండా జన్మించిందని ఆయన గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు పరిరక్షించబడుతున్నాయని చెప్పారు.కార్మికుల ఐక్యతే వారి బలం అని, తమ హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉస్మాన్,సాయిలు,తోఫిక్ అలీ, వెంకటేశం, బిక్షపతి, అజీజ్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటాలకు పిలుపు

రామచంద్రపురం, మే 1, (సిరి న్యూస్):

ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు నాయి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.మే డే సందర్భంగా రామచంద్రపురం పారిశ్రామిక ప్రాంతంలోని ఎక్సెల్ క్రాఫ్ట్ పరిశ్రమ వద్ద అలాగే ఈఎస్ఐ ఆసుపత్రిలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా బలహీనపరుస్తోందని విమర్శించారు.మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, రామ్ రెడ్డి, యాదయ్య, మహేందర్, లోకనాథ్, పోచమ్మ, సోనీ తదితరులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

రసాయన శాస్త్రంలో నగరపు లక్ష్మీకుమారికి పీహెచ్.డీ.

రామచంద్రపురం,(పటాన్చెరు), మే 1, (సిరి న్యూస్):

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని నగరపు లక్ష్మీకుమారి పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించారు.క్యాన్సర్ నిరోధక ఔషధాల తయారీలో ఉపయోగించే కీలక మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐ) సంశ్లేషణపై ఆమె పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధన తక్కువ ఖర్చుతో, పారిశ్రామిక వినియోగానికి అనువైన సమర్థవంతమైన విధానాలను సూచిస్తుందని మార్గదర్శకులు తెలిపారు.లక్ష్మీకుమారి విజయంపై గీతం విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

విహెచ్ ను కలిసిన గాలి అనిల్ కుమార్

సలహాదారుగా నియామకంపై శుభాకాంక్షలు

రామచంద్రపురం, మే 1 (సిరి న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమం, అభివృద్ధి శాఖ సలహాదారుగా నియమితులైన సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు (విహెచ్)ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా బీసీ సంక్షేమ రంగంలో విహెచ్ అనుభవం, మార్గదర్శకత్వం కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.విహెచ్ నాయకత్వంలో రాష్ట్రానికి మరింత దిశానిర్దేశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కార్మికుల కష్టాలను గుర్తిస్తూ,వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ మే,01(సిరిన్యూస్)

కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం,జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్సాహితి,జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. . కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు.అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు.కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్.సిబ్బంది కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూమి కబ్జా

- చర్యలు తీసుకోవాలని బిజెపి కౌన్సిలర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం..
- పలకలు తొలగింపు పై తాసిల్దార్ నిర్లక్ష్యంపై ఫిర్యాదు.
- అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని పట్టించుకోవడం లేదు...

రామాయంపేట, మే 1 (సిరి న్యూస్

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని

1421 లో ప్రభుత్వ భూమిని కాపాడాలని, బిఆర్ఎస్ నాయకుల అండదండలతో ఒక వ్యక్తి అసైన్డ్ ల్యాండ్ లో పలకలు పాతినా.. పట్టించుకోవాల్సిన సంబంధిత తహసిల్దార్ చోద్యం చూస్తున్నారనీ

బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ జంగంపల్లి

శంకర్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వినతిపత్రం అందజేశారు.శుక్రవారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు.రామాయంపేట మున్సిపాలిటీ పరిధి 1421 సర్వే నెంబర్ లో ఎన్ హెచ్ 44 కి విస్తరించి వందల ఎకరాల కు పైగా ప్రభుత్వ భూమి ఉందనీ, అయితే ఈ భూమిని బిఆర్ఎస్ పార్టీ నాయకుల అండతో ఒక వ్యక్తి దర్జాగా ఆక్రమించుకొని చుట్టూ పలకలు ఫాతినా, రెవెన్యూ అధికారులు చూడ నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యేకు అందజేసిన వినతిపత్రంలో

బిజెపి కౌన్సిలర్ శంకర్ గౌడ్ విమర్శించారు.

భవిష్యత్తులో ప్రజల అవసరాలకు మరియు ప్రభుత్వ అవసరాలకు వినియోగించడానికి ఈ భూమి ఉపయోగపడుతుందని తెలిపారు. కానీ కొందరు రాజకీయ నాయకుల అండతో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారనీ ,1421లో వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న భూమి పట్టణానికి ఆనుకొని ఉండటంతో కోట్ల రూపాయలు విలువచేసే భూములను పలుచోట్ల రాత్రికి రాత్రి చదును చేసి కబ్జాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. పట్టణంలోని అయ్యప్ప గుడి వద్ద 1421 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని పట్టణానికి చెందిన ఒక వ్యక్తి కబ్జా చేయగా, ఇటీవల సిరి దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చిందని శంకర్ గౌడ్ గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులు దురాక్రమనకు గురవుతున్నాయని, పత్రికల్లో వచ్చి నెల రోజులు దాటుతున్న చర్యలు తీసుకోవాల్సిన తాసిల్దార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు అన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ

అధికారులు పట్టించుకోకపోతే ఇంకెవరు పట్టించుకుంటారని తెలిపారు. ఇప్పటికైనా సత్వరం స్పందించి రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని శంకర్ గౌడు ఎమ్మెల్యే కు సూచించారు.

పేదరికాన్ని జయించి పట్టుదలతో ఘన విజయం

- కష్టాల మధ్య మెరిసిన ప్రతిభ
- తండ్రి లేకున్నా తల్లి బలంతో
- ఇబ్బందులను అధిగమించిన అనుష్క
- నల్లవల్లి పాఠశాలకు ఫస్ట్, మండలంలో మూడో ర్యాంక్ సాధించిన అనుష్క

గుమ్మడిదల మే 1 (సిరి న్యూస్):

గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని దానోళ్ల అనుష్క. పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె 550 మార్కులు సాధించి నల్లవల్లి ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంక్ సాధించడంతో పాటు గుమ్మడిదల మండలంలో మూడో ర్యాంక్‌ను దక్కించుకుంది. కష్టసాధ్య పరిస్థితుల్లో చదువుకుని ఈ విజయాన్ని అందుకోవడం అనుష్క పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది. చిన్న వయసులోనే తండ్రి దానోళ్ల పోచయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో తల్లి సంరక్షణలో పెరిగిన అనుష్క ఎన్నో ఇబ్బందులను అధిగమించి ఈ ఘనత సాధించడం గ్రామస్థులను కదిలించింది.ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ పోచయ్య ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులు ఆంజనేయులు, కానోజీ రాము విద్యార్థి అనుష్కను శాలువాతో సత్కరించి బహుమతిని అందజేశారు. గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అనుష్క మరింత కృషి చేసి ఉన్నత విద్యలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వార్డ్ సభ్యులు ఆకాంక్షించారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక ఇంతటి విజయాన్ని సాధించడం గ్రామానికి గర్వకారణమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఫయాజ్ షరీఫ్, యువ నాయకులు శివ గౌడ్, గాండ్ల శ్రీశైలం, భార్గవ్ రెడ్డి, బిక్షపతి, దినాకర్, మధు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

గోల్పర్తిలో ఘనంగా పెద్దమ్మ పండుగ. హాజరైన ఎమ్మెల్యే రోహిత్ రావు

రామాయంపేట మే 1 (సిరి న్యూస్)

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తిలో పెద్దమ్మ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మెదక్ శాసనసభ్యుడు.డా. మైనంపల్లి రోహిత్ రావు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు , వైస్ చైర్ పర్సన్ పోచమ్మల నవనీత గణేష్ 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, 3వ వార్డు కౌన్సిలర్ గూగులోతు రవి, 6 వ వార్డు కౌన్సిలర్ పుట్టి సందీప్, 9వవార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్,11వ వార్డ్ కౌన్సిలర్ దాకి శ్యామల స్వామి, కోఆప్షన్ సభ్యులు గౌస్, దేమే యాదగిరి, చింతల రాధా భవాని యాదగిరి, మోబిన్, కాంగ్రెస్ నాయకులు ,జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి,జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, మరియు మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చింతల స్వామి,తొంటావలి యాదగిరి,చిలుక విరాట్, సుధీర్,దేవుని నరేష్, గణేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సామ్రాజ్యవాదనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి

- కార్మిక చట్టాలు పరిరక్షణ కోసం మే డే స్ఫూర్తితో పోరాడాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య..
- రామాయంపేట లో ఘనంగా మే డే ఉత్సవాలు.

రామాయంపేట, మే 1 (సిరి న్యూస్)

సామ్రాజ్యవాద పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా శుక్రవారం నాడు రామాయంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు రామాయంపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సేమ్ టు యు కార్యాలయం ముందు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం, అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు హక్కుల కోసం పోరాడితే పోలీస్లు జరిపిన కాల్పుల్లో కార్మికులు చనిపోయారని వారి రక్తంతో తడిసిందే ఎర్ర జెండా అని అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే పతాకాన్ని ఎగురవేసినప్పుడు ఆ పతాకపు నీడలో, ఆ పతాకం సాధించిపెట్టిన హక్కులు లేకుండా పోతున్నాయని అన్నారు.దేశంలోని 10 మంది చేతుల్లో 21% సంపద 1% జనాభా చేతిలో 58% దేశ సంపద పొగౌతూ క్రింది 50% ప్రజల దగ్గర కేవలం 12% సంపద మాత్రమే ఉండే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.సంఘటి తమైన పని పద్ధతులు ఉండాలని మేడే స్ఫూర్తి సూచిస్తుంటే దేశంలో ఇప్పటికే దాదాపు 77% కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ద్వారా నియామకాల ప్రక్రియ కొనసాగుతు న్నదన్నారు .2025 సంవత్సరంలో 58.2% కాంట్రాక్టు వర్కర్లకు రాత పూర్వక నియామక పత్రాలు లేవని,51.7% మందికి సాంఘిక భద్రతకి అర్హతనే లేదని చెప్పారు.యాజమాన్యాలు మరింత భారం తగ్గించుకోవడానికి సులువుగా ఉండటం కోసం గత 100 సంవత్సరాలలో కార్మికు లందరూ ఐక్యంగా పోరాడి సాధించుకున్న 29 కేంద్ర కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కలరస్తుందని అన్నారు.మేడే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాలు జరిగి కార్మికులకు చాలా వరకు విముక్తి కలిగించాయని అన్నారు.ప్ర యివేటికరణ విధానాలు అమలు చేయడం వలన దేశంలో సంపన్నులు పెరిగిపోతు న్నారని, పేదలు మరింత పేదరికంలోకి నెట్ట బడుతున్నారని అన్నారు. మోడీ అధికా రంలోకి వచ్చిన 12 ఏండ్లుగా కార్మికులపై పని గంటలు పెంచుతు, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు.మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టాబేడుతూ న్నారని అన్నారు. దేశ సంపదను పెట్టుబడి దారులకు కట్టబెట్టి దేశ భక్తి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి బాలమణి మాట్లాడుతూ★ జిల్లాలో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. కార్మిక చట్టాలు జిల్లాలో అమలు కావడం లేదని అన్నారు.బీడీ కార్మికులుకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ ప్రభుత్వాలకు పట్టదా అని అన్నారు.జిల్లాలో ఉన్న పరిశ్రమలల్లో కనీస వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. చట్టబద్ధంగా కార్మికులకు రావాల్సిన సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నీలం బాబు పుష్ప మహేందర్ లహరి రాంబాబు మంజుల తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరికి సహాయం చేయడం మన బాధ్యత

- వేసవిలో దాహార్తి తీర్చేందుకు సిజిఆర్ ట్రస్ట్ చలివేంద్రం ప్రారంభం
- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, మే1 (సిరి న్యూస్):

సమాజంలో ప్రతి ఒక్కరికీ సహాయం చేయడం మన బాధ్యత అని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. తీవ్రమైన వేసవి ఎండల నేపథ్యంలో ప్రయాణికులు, కార్మికుల దాహాన్ని తీర్చేందుకు సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదల బస్టాండ్ ఆవరణలో ఉచిత తాగునీటి చలివేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ కలిసి ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దాహంతో అలమటించే వారికి చల్లని నీరు అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని బస్టాండ్లకు వచ్చే ప్రయాణికులు, రోజువారీ కూలీలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో వారికి కనీస సౌకర్యంగా తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సేవా భావంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం అని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సిజిఆర్ ట్రస్ట్ సామాజిక బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అభి శెట్టి రాజు, సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, మురళి నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ, భాస్కర్, బక్క సత్యనారాయణ, హుస్సేన్, తుపాకుల రాజు, మూసిన్, జైపాల్ రెడ్డి ఆటో యూనియన్ శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10 ఏళ్లలో రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించారు

- రామాయంపేట అభివృద్ధికి నోచుకోలేదు.
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు విమర్శ.
- కాంగ్రెస్ లో భారీ చేరికలు..
- హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ..

రామాయంపేట, మే 1 (సిరి న్యూస్)

గతంలో పదేళ్లు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి విషయంలో బ్రష్టు పట్టించిందని, రామాయంపేట పట్టణం పూర్తిగా వెనుకబాటుకు ఆ పార్టీ కారుణమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు విమర్శించారు.శు క్రవారం నాడు రామాయంపేట పట్టణంలో నీ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కో ఆప్షన్ ఎన్నికలు, అనంతరం నిర్వహించిన పాలకమండలి సమావేశానికి ఎమ్మెల్యే రోహిత్ రావు హాజరై ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా గెలిచానని, వారి కోరిక మేరకు పనులు చేస్తాననీ తెలిపారు. దశల వారిగా తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లన్నింటిని పూర్తి చేస్తానని తెలిపారు. అభివృద్ధి విషయంలో పార్టీలు అవసరం లేదని, కేవలం ఎన్నికల సమయంలో నే పార్టీలు ఉంటాయని, ఆ తర్వాత అందరం కలిసి అభివృద్ధికి పాటుపడాలని ఆయన హి తవు పలికారు. అనంతరం రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పని చేయాలని కోరారు. ప్రజలు మనకి ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకుండా, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్ లు చౌదరి చరిత, కోక్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత పాలకమండలి సమావేశంలో మాట్లాడిన పలు అంశాలు ఇంతవరకు ఆచరణలో అమలు కాలేదు అని తెలిపారు. వార్డుల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన తన వార్డులో జరగడం లేదని ప్రవీణ్ కుమార్ తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్,మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు దేవుని రంజిత్, పుట్టి సందీప్, మద్దెల మాధవి, బైరం స్వప్న, జంగంపల్లి శంకర్ గౌడ్, దాకి శ్యామల స్వామి, రవి, కోఆప్షన్ సభ్యులు దే మే యాదగిరి, చింతల రాధా భవాని యాదగిరి, మహమ్మద్ గౌస్ పాషా, ఆసియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ క్రమశిక్షణ గల పార్టీ..

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు సమక్షంలో వందమంది చేరిక..కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, క్రమ శిక్షణ రాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ బోమని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు తెలిపారు. శుక్రవారం నాడు రామాయంపేట కు సమీపంలో ఉన్న మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ గెస్ట్ హౌస్ లో జరిగిన కార్యక్రమంలోమున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఒకటి , నాలుగు, పది వార్డుల నుండి సుమారు 100 మంది వరకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.బి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు వోద్ధి స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ హనుమంతరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించారు.

ఘనంగా ముగిసిన శ్రీ జగదాంబ మాత సంత్ సేవలల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుక!

- మూడు రోజులపాటు అన్నదానం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు!!

శివంపేట మే 1 (సిరి న్యూస్)

శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ శ్రీ జగదాంబ మాత మరియు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.29-04-2026 బుధవారం రోజు నుండి 01-05-2026 శుక్రవారం రోజు వరకు వివిధ పూజా కార్యక్రమాలు వేద పండితుల మధ్య ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మూడు రోజులపాటు అన్నప్రసాద విస్తరణ నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తులకు వివిధ పార్టీ నాయకులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మూడు రోజులు జరిగిన అన్నదాన కార్యక్రమానికి శ్రీ వేణుగోపాలస్వామి రైస్ మిల్ ఉసిరికాపల్లి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, సురేందర్ రెడ్డి, ఉసిరికాపల్లి సర్పంచ్ మర్రి సబిత కృష్ణారెడ్డి, సిలువేరి వీరేశం, బిమ్ల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గ నాయక్, జరుపుల ధనరాజ్, కాట్రోత్ శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించి న వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ జగదాంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడితే దాడుల

చెరువుల కాలుష్యంపై ప్రశ్నిస్తే చంపేస్తారా?

అధికార గర్వంతో న్యాయవాదిపై దాడి

జిన్నారం న్యాయవాదుల ఆగ్రహం

న్యాయవాదిపై దాడి చేసిన వారిపై కేసులేవి

పోలీసుల వైఫల్యం పై జిన్నారం బార్ అసోసియేషన్ సభ్యుల అగ్రహం

జిన్నారం మే 1 సిరి న్యూస్

అడ్వకేట్ రమాకాంత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ జిన్నారం బార్ అసో సియేషన్ సభ్యులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. గడ్డపోతారం పురపాలిక కాజిపల్లికి చెందిన సామాజిక కార్యకర్త న్యాయవాది దండే రమాకాంత్ ఇంట్లోకి అక్రమంగా చొరబడి దాడికి పాల్పడ్డారు. ఆయన వెంటనే బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దండే రమాకాంత్ ఇచ్చిన ఫిర్యాదులు 26 తేదీన రాత్రి 7 గంటలకు కాజిపల్లి-కి చెందిన కొంతమంది నా ఇంటి పైకి వచ్చి దాడి చేశారని తెలిపారు. ఇంట్లో ఉన్న వస్తువులు మరియు ఇంటి డోర్లు అన్ని పగలగొట్టి నన్ను బయటకు రావాలని అనడంతో నేను ఇంట్లో నుండి 100 కు డయల్ చేశాను,పోలీసులు తక్షణమే వచ్చి వారిని పంపీయడంతో ప్రాణాప్రాయం తప్పిందని అన్నారు అసలేం జరిగింది... ధర్మి చెరువు కాలుష్యం గండిచేరువు ఎఫ్టీఎల్ తగ్గింపు నీటి సమస్యలపై కాజీపల్లి లో ఏర్పా టుచేసిన ప్రజా సమావేశంలో దండే రమాకాంత్ మాట్లాడుతూ ఎన్నికైన ప్రజాప్రతి నిధులు చెరువులను కాపాడటంలో విఫలమయ్యారు. ప్రజలు, మహిళా ప్రజా ప్రతిని ధులకు ఓటు వేసిన, అసలు అధికారాన్ని, మాత్రం వారి భర్తలు దుర్వినియోగం చేస్తున్నారు అని అన్నారు.వారి మౌనం నిర్లక్ష్యం వల్లనే ధర్మీ చెరువు కాలుష్య పరిమా ణాలకు కాజీపల్లి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు సభలో ప్రస్తావించగా,కక్షతో ఈ దాడి యత్నం జరిగిందని ఆయన ఆరోపించారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదు అంటూ అడ్వకేట్ పై దాడిని తీవ్రంగా పరిగ ణించిన బార్ అసోసియేషన్ సభ్యులు,దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నిరుపేదలకు సొంటింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభత్వ లక్ష్యం

(సిరి న్యూస్) కొండాపూర్, మే 1:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంటింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభత్వ లక్ష్యంగా పనిచేస్తుందని, సంక్షేమ పథకాల ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని సుభిక్షంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండలం సీకోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల పూర్తి సందర్భంగా సర్పంచ్ మహేశ్వరీ కొమురయ్యలతో కలిసి గృహల ప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలను సామాన్య ప్రజలకు అందుబా టులోకి తెచ్చి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు హామీలను అమలుపరుస్తూ రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ 500 వంటగ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పావుల వడ్డీ రుణాలు, మహిళా సాధికారత పెంచేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాజీ ఎంపీటీసీ నర సింహారెడ్డి, మాజీ పిఏసియస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నూతన మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, వార్డ్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

ప్రభుత్వ సలహాదారు హనుమంతన్నను కలిసిన గాలి అనిల్ కుమార్

కొల్చారం మే 0 1 (సిరి న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా (బీసీ సంక్షేమం, అభివృద్ధి శాఖ) నియ మితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ వి. హనుమంతరావును ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత, పిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ శుక్రవారం నాడు కలిశారు. వి.హనుమంతరావు నివాసంలో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తన అనుభవం, మార్గ దర్శకత్వం రాష్ట్ర ప్రగతికి మరింత దిశానిర్దేశం చేస్తుందని గాలి అనిల్ కుమార్ తెలిపారు.

ప్రాణాలతో చెలగాటం!

- కంచె లేని ట్రాన్స్ ఫార్మర్
- ప్రజల ప్రాణాలు పోతే ఎవరిది బాధ్యత?
- తక్షణం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్

గుమ్మడిదల మే 1 (సిరి న్యూస్):



గుమ్మడిదల పురపాలక సంఘ పరిధిలోని ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎలాంటి రక్షణ కంచె లేకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇండ్లకు అతి సమీపంలో ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడైనా ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితిలో ఉంది.ప్రత్యేకంగా, చిన్నారులు ఆ ప్రాంతంలోనే నిర్లక్ష్యంగా ఆడుకుంటుండటం, పక్కనే రహదారి ఉండటంతో పశువులు, గొర్రెలు, మేకలు నిరంతరం అక్కడి నుండి వెళ్లడం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని మరింత పెంచుతున్నాయి. విద్యుత్ పరికరాల పట్ల అవగాహన లేని చిన్నారులు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు చేరే అవకాశం ఉండటంతో ఎలాంటి అపస్రుతి జరిగినా తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.ఇలాంటి తీవ్రమైన సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పలుమార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని వారు వాపోతున్నారు. కాబట్టి ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ బలమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి అపస్రుతి జరగ కముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విధి నిర్వహణలో ఉన్న అధికారిపై కండక్టర్ దాడి

- టీజీఎస్ఆర్టీసీ చెకింగ్ ఇన్‌స్పెక్టర్‌లకు గాయాలు
- కండక్టర్ దేవ్‌సోత్ వసంత్ పై క్రిమినల్ కేసు

జోగిపేట మే01, (సిరి న్యూస్):

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో టీజీఎస్ఆర్టీసీ చెకింగ్ ఇన్‌స్పెక్టర్‌లపై ఆర్టీసీ కండక్టర్ దేవసోత్ వసంత్ భౌతిక దాడి ఘటన జిల్లాలో సంచలనం రేపింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శుక్రవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో, టీజీఎస్ఆర్‌టీసీ హెడ్ క్వార్టర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్ పెద్దదొడ్డి యేసయ్య ఇన్–ఛార్జ్ టిటిఐ, వి.ప్రకాష్ టిటిఐ లు తన బృందంతో కలిసి జహీరాబాద్ – నారాయణఖేడ్ మార్గంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఝరాసంగం మండలం కప్పడ్ గ్రామ సమీపంలో నారాయణఖేడ్ డిపోకు చెందిన బస్సు (నెం. టీజీ 15 జడ్–0082) ను తనిఖీ చేశారు. ఆ సమయంలో కండక్టర్ ఒక ప్రయాణికుడి వద్ద నుండి రూ. 20 నగదు తీసుకున్నప్పటికీ, అతనికి టికెట్ జారీ చేయనట్లు అధికారులు గుర్తించారు.ఈ నేపథ్యంలో తనిఖీ అధికారులు, నిబంధనల ప్రకారం కండక్టర్‌కు 'ఛార్జ్ మెమో' జారీ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, ఆ కండక్టర్ దేవ్‌సోత్ వసంత్ అధికారులతో వాగ్వాదానికి దిగాడు. తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రయాణికులను రెచ్చగొట్టి దాడికి పాల్పడిన కండక్టర్ దేవ్‌సోత్ వసంత్ పై కఠినమైన శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అధికారులను విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, బస్సులోని ప్రయాణికులను అధికారులపైకి రెచ్చగొట్టాడు. అంతటితో ఆగకుండా తన కాలి చెప్పుతో అధికారులపై దాడికి తెగబడ్డాడు. అధికారుల నుంచి రికార్డులను (చార్జి మెమో, ఎంటీడీ 353 బుక్) లాక్కొని దౌర్జనానికి దిగాడు. ఈ దాడిలో టిటిఐ ఇన్–ఛార్జ్ యేసయ్య ఎడమ చేతి వేలికి గాయం కాగా, మరో అధికారి వి. ప్రకాష్ నుదుటిపై తీవ్రమైన గాయాలయ్యాయి.ఈ ఘటనపై బాధిత చెకింగ్ అధికారి యేసయ్య రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. (ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా అడ్డుకోవడం మరియు గాయపరచడం) కింద కండక్టర్ దేవ్‌సోత్ వసంత్ , దాడిలో పాల్గొన్న ప్రయాణికులపై పోలీసులు కేసు నమోదు చేశారు. అధికారులను తప్పుదోవ పట్టించేలా కండక్టర్ వ్యవహరించిన తీరుపై సంస్థ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది.

అధికారులపై దాడి చేయడం క్షమించరాని నేరం

టీజీఎస్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి స్పందిస్తూ, సంస్థలో సిబ్బంది క్రమశిక్షణా రాహిత్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. కేవలం టికెట్ లేని ప్రయాణికుడి కేసు నుండి తప్పించుకోవడానికి సంస్థ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై ఇటువంటి దాడులకు పాల్పడితే చట్టపరంగా శిక్షలు తప్పవని, ఉద్యోగులందరూ సహృద్భావ వాతావరణంలో పనిచేయాలని ఆయన సూచించారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి.మే01(సిరి న్యూస్)

కార్మికుల కష్టాలను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు – 2026 ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్శ్రీ మతి సాహితి, జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు.అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్.సిబ్బంది కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు

ఘనంగా మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామచంద్రపురం, మే 1 (సిరి న్యూస్):

తెలంగాణ శాసన మండలి మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భూపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, భూపాల్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజా సేవకు అంకితమై పనిచేస్తున్నారని కొనియాడారు. విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెట్టు కుమార్ యాదవ్, తొంట అంజయ్య, జగన్నాథ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై భూపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు తెల్లాపూర్‌లో 'సి' స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి

రామచంద్రపురం, మే 1 (సిరి న్యూస్):

అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ (ASKES) ఆధ్వర్యంలో నిర్మించిన 'సి' స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం మే 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు తెల్లాపూర్ జ్యోతిరావు పూలే కాలనీలో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే ప్రొఫెసర్ కంచె ఐలయ్య, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి, ASKES చైర్మన్ కొల్లూరి సత్తయ్య తదితరులు పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి కొల్లూరి భరత్ (ASKES జనరల్ సెక్రటరీ & తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్) ఆహ్వానం పలుకుతున్నారు."ప్రతిభకు పేదరికం అడ్డుకా కూడదు" అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కాంప్లెక్స్‌లో క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, కరాటే, కబడ్డీ వంటి క్రీడల్లో శిక్షణ అందించనున్నారు. పేద మరియు మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు, నిపుణుల కోచింగ్ అందించడం ప్రధాన లక్ష్యంగా ఉంది.ASKES సంస్థ విద్య, సామాజిక సేవ రంగాల్లో సేవలందిస్తూ, విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 'బువ్వ బండి' ద్వారా ఆహార పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.

కొల్చారంలో మే డే వేడుకలు

కొల్చారం మే01 ,(సిరి న్యూస్)

కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలిచే మే 1 అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని సిఐటియు (CITU) ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కార్యదర్శి నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు.ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం నిర్వహించిన సభలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం పోరాటం నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి సత్తయ్య వివిధ రంగాలకు చెందిన కార్మికులు, నాయకులు పాల్గొని మే డే ప్రాముఖ్యతను వివరించారు. కార్మికుల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.చివరగా కార్మికుల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

శ్రీ జగదాంబ మాత సంత్ సేవలల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకకు హాజరైన సంఘ సేవకులు.!

- విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి 10000 వేలు విరాళం అందజేత.!!
- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!!

శివంపేట మే 1 (సిరి న్యూస్)

శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ శ్రీ జగదాంబ మాత మరియు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం తాజా మాజీజెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జగదంబ మాత , సేవాలాల్ గుడి నిర్మాణానికి తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ మహారాజ్ దయతో అందరూ సంతోషంగా ఉండాలని, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ దేవాలయం ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



గంటల తరబడి ఇయర్ ఫోన్స్ వాడేస్తున్నారా..

అయితే ప్రమాదంలో పడ్డట్టే..

ఇయర్ ఫోన్స్ వాడే అలవాటు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఈ రోజుల్లో దాదాపు ప్రతి ఒక్కరికీ కూడా ఇయర్ ఫోన్స్ అనేవి మొబైల్ ఫోన్‌తో పాటు తమ శరీర అవయంగా మారిపోయాయి. వీటిని ప్రతి చోటకు క్యారీ చేస్తుంటారు. మ్యూజిక్, ఆన్‌లైన్ క్లాసులు, వర్క్ ఫ్రం హోమ్, స్ట్రెస్ రిలీఫ్ ఇలా ఏదో ఒక కారణంతో ఎప్పుడూ ఇయర్ ఫోన్స్‌ను చెవిలో పెట్టే ఉంచడం ఈరోజుల్లో షరామామూలైపోయింది. ప్రయాణాలు చేసే వారు అయితే ఆ ప్రయాణం అంతా కూడా ఇర్‌ఫోన్స్ పెట్టుకుని మ్యూజిక్ వింటూ సీనరీని ఎంజాయ్ చేస్తుంటారు. కానీ వీటి వినియోగంలో జాగ్రత్త పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇయర్ ఫోన్స్ ఎక్కువగా వాడితే వినికిడి సమస్యలు రావడమే కాకుండా శాశ్వతంగా వికిడి శక్తిని కోల్పోయే ప్రమాదం కూడా ఉందని నిపుణులు చెప్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.5 బిలియన్ మంది యువత అత్యధిక సౌండ్ పెట్టుకుని సంగీతం వింటుంటారు. పక్కనే ఉన్న వ్యక్తి కేకలు వేసినా వీరికి వినిపించదు. వీరు వీరి లోకంలో ఉంటారు. ఆ స్థాయి సౌండ్‌తో ఇయర్ ఫోన్స్‌ను వినియోగించడం వల్ల వినికి సంబంధిత సమస్యలు తప్పవని వైద్య నిపుణులు అంటున్నారు. ఇదే విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కూడా ధృవీకరించింది. ప్రస్తుతం 35 సంవత్సరాల కంటే తక్కువ



వయసు ఉన్న వారు అధికంగా ఇయర్ ఫోన్‌లు వాడుతున్నారు. వారిలో 50 శాతం మంది వినికి సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ సమస్య రానున్న కాలంలో మరింత పెరిగే ప్రమాదం ఉందని డబ్ల్యూ హెచ్ఓ హెచ్చరిస్తోంది. కావున యువత అంతా కూడా ఇయర్ ఫోన్స్ వినియోగం విషయంలో కాస్తం జాగ్రత్తా ఉండాలని చెప్తున్నారు నిపుణులు.

శాశ్వత చెవుడు రావొచ్చు..

అధిక శబ్దింతో ఇయర్ ఫోన్స్ వినియోగిస్తే శాశ్వత చెవుడు కూడా రావొచ్చని వైద్యులు అంటున్నారు. సాధారణంగా మనం ఏదైనా ఒక శబ్దాన్ని వింటున్నాం అంటే అందుకు మన కర్ణబేరి కారణం. మన చెవుకు చేరే శబ్ద తరంగాలను బట్టి కర్ణబేరి వైబ్రేట్ అవుతుంది. తద్వారా చెవిలో ఉండే కండరాలు కదిలి మన మెదడుకు ఆ సౌండ్‌ను అర్థమయ్యేలా చేస్తాయి. అధిక శబ్దంతో సంగీతం వినడం ద్వారా కర్ణబేరిపై పనిభారం పెరుగుతుంది. కర్ణబేరి అతి వేగంగా, బలంగా వైబ్రేట్ అవుతుంది. ఆ సమయంలో చెవిలోని కండరాలను కాపాడుతూ ఉండూ చిన్నపాటి హెయిర్ పార్టికల్స్.. కొంతకాలానికి ఆ హెవీ ఫ్రీక్వెన్సీ వల్ల బలహీనపడతాయి. కొంతకాలానికి అవి పూర్తిగా నిర్వీర్యమవుతాయి. అవి రీజనరేట్ కావు. దాంతో శాశ్వత చెవుడు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ కూడా ఇయర్ ఫోన్స్ వాడే సమయంలో శబ్దాన్ని కాస్తంత తక్కువగా పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇన్ఫెక్షన్లు తప్పవు..

అంతేకాకుండా గంటల తరబడి ఇయర్ ఫోన్స్ పెట్టుకోవడం వల్ల చెవిలో గాలి ఆడదు. దాంతో చెవిలో ఫంగస్, బ్యాక్టీరియాలు పేరుకుపోతాయి. వీటి వల్ల చెవిలో దురద, నొప్పి, చీము కారడం, చెవి పోటు, చెవిలో గుయ్ మనే శబ్దం వచ్చినట్లు ఉండటం వంటి అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. కొన్ని కొన్ని సందర్భాల్లో కర్ణబేరి పొరలో బ్యాక్టీరియా పేరుకుపోవడం వల్ల దానిని క్లీన్ చేయడం కోసం మన శరీరం ఒక విధమైన ద్రవాన్ని విడుదల చేస్తుంది. అది అధికమైనప్పుడు కూడా చెవి సంబంధిత సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటి బారిన పడకుండా ఉండాలంటే ఇయర్ ఫోన్, ఇయర్ బడ్, బ్లూటూత్ వంటి వాటిని ఎక్కువ సమయం వినియోగించడం మానుకోవాలని సూచిస్తున్నారు.



సౌండ్ తగ్గించండి బాస్..

వృత్తి రీత్యా కొందరు ఎక్కువ సేపు ఇయర్ ఫోన్స్ వాడటం అనివార్యమవుతుంది. అలాంటి వారు సౌండ్ తగ్గించుకోవడం ద్వారా ఈ సమస్యల నుంచి కాస్తంత గట్టెక్కొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన వినే శబ్దం 60 డెసిబెల్స్ కంటే తక్కువగా ఉండాలి. అలా ఉంటే మనం ఎక్కువ సేపు ఇయర్ ఫోన్స్ వినియోగించినా పెద్దగా ఇబ్బంది ఉండదు. సమస్య కూడా తీవ్రతరంగా మారదు. అలా కాకుండా సౌండ్‌ను 85 డెసిబెల్స్ న్నా ఎక్కువగా ఉంచితే మాత్రం వినికిడి లోపం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అయితే మన ఫోన్‌లో శబ్దం ఎన్ని డెసిబెల్స్‌లో వస్తుందో కొలవడం కష్టం. అందుకని ఎప్పుడూ కూడా శబ్దాన్ని ఫోన్‌లో ఇచ్చిన దాంట్లో సగం అంటే 50శాతం పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దాంతో పాటుగా ఎంత వృత్తి, ఉద్యోగమే అయినా ప్రతి గంటలకు ఒక 10 నిమిషాలు అయినా చెవులకు రెస్ట్ ఇవ్వాలని నిపుణులు చెప్తున్నారు.

ఇతరులు ఇయర్ ఫోన్స్ వాడొద్దు..

చాలా మంది పక్కవారి ఇయర్ ఫోన్స్ తీసుకుని వాడేస్తుంటారు. కానీ అలా చేయడం చాలా ప్రమాదకరమని నిపుణులు అంటున్నారు. మన తోబుట్టులవైనా ఒకరి ఇయర్ ఫోన్స్‌ను మరొకరు వాడటం వల్ల లేనిపోని ఇబ్బందులు వస్తాయని, ఇద్దరిలో ఏ ఒక్కరికైనా ఏ రకమైన ఇన్ఫెక్షన్ ఉన్నా.. అది రెండో వ్యక్తికి కూడా సోకుతుందని అంటున్నారు. ఇయర్ ఫోన్లు వాడే వారి చెవుల్లో బ్యాక్టీరియా 7 రెట్లు అధికంగా పెరుగుతుంది. మనం వాడే ఇయర్ ఫోన్స్‌పై కోట్ల రకాల బ్యాక్టీరియాలు ఉంటాయి. మరొకరి ఇయర్ ఫోన్స్ వాడామంటే.. వాటిపై ఉండే బ్యాక్టీరియా అదనంగా మన చెవుల్లోకి చేరి అనేక సమస్యలకు దారి తీస్తుంది.

హెడ్ ఫోన్స్ వినియోగం మంచిది..

చాలా మంది రకం ఏదైనా ఇయర్ ఫోన్స్ అనే అంటారు. కానీ ఇయర్ ఫోన్స్ వేరు, హెడ్ ఫోన్స్ వేరు. చెవిలో ఇమిడిపోయేలా ఉండే వాటిని ఇయర్ ఫోన్స్ అంటారు. చెవిపై పెట్టే వాటిని హెడ్ ఫోన్స్ అంటాం. ఇయర్ ఫోన్స్ వినియోగం వల్ల అనేక సమస్యలు వస్తాయి. శబ్దం నేరుగా చెవిలోకి వెళ్లి కర్ణబేరిపై అధిక భారం మోపుతాయి. చెవిలోకి గాలి వెళ్లకుండా చేసి ఇన్ఫెక్షన్లు వచ్చేలా చేస్తాయి. కానీ హెడ్ ఫోన్స్ వినియోగిస్తే ఈ సమస్యలు చాలా వరకు రావని వైద్యులు చెప్తున్నారు. కానీ హెడ్ ఫోన్స్‌లో కూడా శబ్దాన్ని తగ్గించే పెట్టుకోవాలని సూచిస్తున్నారు. హెడ్ ఫోనస్ వినియోగించే సమయంలో శబ్దం నేరుగా మన చెవిలోకి వెళ్లదు. ఓపెన్ ఏరియా నుంచి చెవిలోకి ప్రవేశిస్తుంది. దాని వల్ల కర్ణబేరిపై భారం పెద్దగా పడదు. దాంతో పాటుగా హెడ్ ఫోన్స్ వినియోగించేటప్పుడు కాసేపటికి ఒక్కసారైన కదిలిస్తుంటాం.. ఆ సమయంలో చెవికి గాలి తగిలి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

మొండి పిల్లలను ఇలా హ్యాండిల్ చేయండి..

చిన్న పిల్లను పెంచడం ఆషామాషీ విషయం కాదు. పిల్లల్లో కొందరు పెరిగే కొద్దీ మొండిగా తయారవుతుంటారు. వాళ్లు కోరుకున్నది కావాల్సిందే అని పట్టబట్టి కూర్చుకుంటారు. పెద్దోళ్లు ఎంత వారిస్తున్నా వినకుండా ఏడుస్తూ.. వాళ్లకి కావాల్సిందే నని డిమాండ్ చేశారు. పిల్లలు పెరిగేకొద్దీ వారు ఇంటి బయట ప్రపంచాన్ని అన్వేషించడం ప్రారంభిస్తారు. పదేళ్ల వయసు వచ్చిన తర్వాత వీరి మొండితనం మరింత పెరుగుతుంది. ఈ క్రమంలో వారు కొత్తకొత్త విషయాలు తెలుసుకుంటుంటారు. వారి మనసు బయట స్నేహితులతో ఎక్కువగా ఉంటుంది. తాము చెప్పిందే అందరూ వినాలన్నట్లు ప్రవిర్తిస్తుంటారు. బయట ప్రపంచానికకి మరింత ఆకర్షితులై తల్లిదండ్రులు మాట వినకుండా వారు మొండిగా తయారవుతారు. ఇలాంటి సమయంలో వీరిని ఎలా హ్యాండిల్ చేయాలో తెలియక చాలా మంది తల్లిదండ్రులు సతమవుతుంటారు. అయితే అలా మొండిగా తయారైన పిల్లలను ఎలా హ్యాండిల్ చేయడాలో కొన్ని టిప్స్ చూడండి..

ప్రోత్సాహం వద్దు: పిల్లలు సాధారణంగా ఏదో ఒకటి డిమాండ్ చేస్తూనే ఉంటారు. అది ఇప్పించని సమయంలో వారు మారాం చేస్తారు. వారు అడిగిన ప్రతి ఒక్కదానికి మీరు ఒప్పుకోవాలని అతను భావిస్తాడు. మీరు అలా చేయకపోతే ఏడుపు ప్రారంభిస్తారు. దీంతో నలుగురూ చూస్తున్నారయినా మీరు దానిని ఇప్పిస్తారు. కానీ అలా మీరు కరగకుండా ఉండాలి. కోపం కూడా తెచ్చుకోకూడదు. పట్టించుకోకుండా ఉండండి. వారు ఏడవగానే మీరు ఓదార్చడానికి వెళితే వారు మరింత మొండిగా తయారవుతారు. ఆ ట్రిక్ బాగా పనిచేస్తుందని అనుకుని ఇక ప్రతి విషయంలో ఇలానే ఏడవం ప్రారంభిస్తారు.

శిక్షించొద్దు: ప్రతి తప్పుకు పిల్లలను శిక్షించవద్దు. బదులుగా, వారికి మాట్లాడే అవకాశం ఇవ్వండి. ఇది పిల్లల కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. తద్వారా తనను తాను మరింత మెరుగ్గా వ్యక్తీకరించగలుగుతారు. ఉదాహరణకు, పిల్లవాడు దేనికైనా అనుమతి అడుగుతున్నట్లయితే, తన మాటలతో తల్లిని ఒప్పించమని చెప్పండి. అటువంటి పరిస్థితిలో, పిల్లలు తమను తాము మరిన్ని విధాలుగా వ్యక్తీకరించడం నేర్చుకుంటారు.

స్వేచ్ఛ కూడా అవసరం: ప్రతి విషయంలోనూ బిడ్డకు నో చెప్పడం కరెక్ట్ కాదు. ఇది వారి మనస్సులో తల్లిదండ్రుల పట్ల ప్రతికూల ఆలోచనలు పెంచుతాయి. అటువంటి పరిస్థితిలో కొంత స్వేచ్ఛ ఇవ్వడం కూడా అవసరం. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడటం, తిరగడానికి అనుమతి ఇవ్వడం వంటివి. అయితే అదే సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచడం కూడా చాలా ముఖ్యం. లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

అన్నింటికీ తిట్టొద్దు: పిల్లవాడు వచ్చి తన తప్పును అంగీకరిస్తే తిట్టడం, కొట్టడం వంటివి చేయొద్దు. అతన్ని తిట్టడానికి బదులు, ప్రశాంతంగా వినండి. ఆ సమయంలో వారికి ఓదార్పు మాత్రమే ఇవండి. తప్పు చేసినప్పుడు ఒప్పుకోవాలని వారికి వివరించండి. అలా చేయడం ద్వారా పల్లల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెరగడంతో పాటు అబద్ధాలు చెప్పే అలవాటు కాకుండా ఉంటుంది.

వాదన వద్దు: పిల్లలు వాదిస్తున్నప్పుడు మీరు తిరిగి వాదించకండి. అలా చేస్తే వాదించడం మంచి పద్ధతేమో అని ప్రతి చోటా అదే పని చేస్తాడు. కాబట్టి పిల్లల మాటల్లో కొన్నింటికే స్పందించండి. ఇది పిల్లవాడు నేర్చుకోవడానికి, అర్థం చేసుకోవడానికి అవకాశం ఇస్తుంది.

ఏడుపుకు లొంగకండి : పిల్లవాడు ఏడుస్తూ, అరుస్తూ, ప్రతి విషయంలో మీతో వాదిస్తుంటే అతడిని ఎక్కువగా పట్టించుకోకండి. లేకుంటే అలాంటి డ్రామాలు ఎక్కువైపోతాయి. నిరంతరం పిల్లలను మెరుగుపరచడానికి ప్రయత్నించండి. ఈ వయసులోనే పిల్లల్ని సరైన దారిలో పెట్టాలి. అతనికి పద్ధతులను నేర్పించాలి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.